21-02-2024 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - జ్ఞానమనే ఖడ్గములో యోగమనే పదును కావాలి, అప్పుడే విజయము లభిస్తుంది, జ్ఞానంలో యోగమనే పదును ఉన్నట్లయితే దాని ప్రభావము తప్పకుండా ఉంటుంది"

ప్రశ్న:- మీరు ఖుదా యొక్క సందేశకులు, మొత్తం ప్రపంచమంతటికీ మీరు ఏ సందేశాన్ని ఇవ్వాలి?

జవాబు:- మొత్తం ప్రపంచానికి సందేశమివ్వండి - ఖుదా చెప్పారు, మీరందరూ స్వయాన్ని ఆత్మగా భావించండి, దేహాభిమానాన్ని విడిచిపెట్టండి, ఒక్క తండ్రినైన నన్ను స్మృతి చేసినట్లయితే మీ శిరస్సుపై ఉన్న పాపాల భారము తొలగిపోతుంది. ఒక్క తండ్రి స్మృతి ద్వారా మీరు పావనముగా అవుతారు. అంతర్ముఖులైన పిల్లలే ఈ విధంగా సందేశాన్ని అందరికీ ఇవ్వగలుగుతారు.

ఓం శాంతి. తండ్రి అర్థం చేయించారు, మనుష్యమాత్రులెవ్వరినీ, దైవీ గుణాలు కలవారినైనా లేక ఆసురీ గుణాలు కలవారినైనా, వారిని భగవంతుడు అని అనలేరు. దైవీ గుణాలు కలవారు సత్యయుగములో ఉంటారని, ఆసురీ గుణాలు కలవారు కలియుగములో ఉంటారని పిల్లలకు తెలుసు, అందుకే బాబా ప్రశ్నలను తయారుచేయించారు, మీరు దైవీ గుణాలు కలవారా లేక ఆసురీ గుణాలు కలవారా? సత్యయుగమువారా లేక కలియుగమువారా? ఈ విషయాలు మనుష్యులకు అతి కష్టం మీద అర్థమవుతాయి. మీరు మెట్ల చిత్రముపై చాలా మంచి రీతిలో అర్థం చేయించవచ్చు. మీ జ్ఞాన బాణాలు చాలా బాగున్నాయి, కానీ వాటికి పదును కావాలి. ఏ విధంగా ఖడ్గానికి కూడా పదును ఉంటుంది. కొన్ని చాలా తీవ్రమైన పదును ఉన్నవి ఉంటాయి. ఏ విధంగా గురు గోవింద్ సింగ్ ఖడ్గము విదేశాలకు వెళ్ళిపోయింది. ఆ ఖడ్గాన్ని తీసుకొని అంతటా సంచరిస్తారు. ఎంతో శుభ్రంగా ఉంచుతారు. కొన్ని రెండు పైసల విలువ చేసే ఖడ్గాలు కూడా ఉంటాయి, వేటిలోనైతే పదును ఉంటుందో, అది చాలా తీవ్రముగా ఉంటుంది. దానికి ఎంతో ఖరీదు ఉంటుంది. పిల్లలలో కూడా అలాగే ఉంటారు. కొందరిలో జ్ఞానం ఎంతో ఉంది, యోగమనే పదును తక్కువగా ఉంది. బంధనాలలో ఉన్నవారు, పేదవారు ఎవరైతే ఉన్నారో వారు శివబాబాను ఎంతగానో స్మృతి చేస్తారు. వారిలో జ్ఞానం తక్కువగా ఉంది, యోగమనే పదును ఎంతో ఉంది. వారు తమోప్రధానము నుండి సతోప్రధానముగా అవుతున్నారు. ఏ విధంగా అర్జునుడు-ఏకలవ్యుని ఒక ఉదాహరణను కూడా చూపిస్తారు. అర్జునుని కన్నా కూడా ఏకలవ్యుడు బాణాలు వేయడంలో చురుకుగా అయిపోయాడు. అర్జునుడు అనగా ఇంట్లో ఉండేవారు, వారు రోజూ వింటారు. వారికన్నా బయట ఉండేవారు చురుకుగా అయిపోతారు. ఎవరిలోనైతే జ్ఞానమనే పదును ఉంటుందో వారి ముందు వీరు సేవలు చేస్తారు. దానిని విధి అని అంటారు. ఎవరైనా ఫెయిల్ అయితే లేక దివాలా తీస్తే తమ దురదృష్టానికి బాధపడతారు. జ్ఞానంతోపాటు యోగమనే పదును కూడా తప్పకుండా కావాలి. పదును లేదు అంటే వారు కోడి వంటి జ్ఞానులు. పిల్లలు కూడా అనుభవం చేసుకుంటారు. కొందరికి పతిపైన, కొందరికి ఇంకెవరిపైనైనా ప్రేమ ఉంటుంది. జ్ఞానంలో చాలా చురుకుగా ఉంటారు కానీ లోపల సంఘర్షణ నడుస్తూ ఉంటుంది. ఇక్కడైతే పూర్తిగా సాధారణముగా ఉండాలి.

అన్నీ చూస్తూ ఏమీ చూడనట్లుగానే ఉండాలి. ఒక్క తండ్రిపైనే ప్రీతి ఉండాలి. అప్పుడే గాయనం చేయడం జరుగుతుంది, చేతులు పనిలో నిమగ్నము, హృదయం ఈశ్వరుడిపై నిమగ్నము... ఆఫీస్ మొదలైనవాటిలో పని చేస్తూ కూడా బుద్ధిలో నేను ఆత్మను అన్నది గుర్తుండాలి. నన్ను స్మృతి చేస్తూ ఉండండి అని బాబా ఆజ్ఞాపించారు. భక్తి మార్గంలో కూడా కార్య వ్యవహారాలు చేస్తూ ఏదో ఒక ఇష్ట దేవతను తలచుకుంటూ ఉంటారు. అదైతే రాతి బొమ్మ. దానిలో ఆత్మ అయితే లేదు. లక్ష్మీ-నారాయణులు కూడా పూజింపబడతారు. అది కూడా రాతి విగ్రహమే కదా. వీరి ఆత్మ ఎక్కడ ఉంది? అని అడగండి. తప్పకుండా ఏదో ఒక నామ-రూపంలో ఉంది అని మీరిప్పుడు భావిస్తారు. ఇప్పుడు మీరు మళ్ళీ యోగబలము ద్వారా పావన దేవతలుగా అవుతున్నారు. లక్ష్యము-ఉద్దేశ్యము కూడా ఉంది. మరొక విషయము, తండ్రి అర్థం చేయిస్తారు, జ్ఞాన సాగరుడు మరియు జ్ఞాన గంగలు ఈ పురుషోత్తమ సంగమయుగములోనే ఉంటారు. ఒకే సమయంలోనే ఉంటారు. జ్ఞాన సాగరుడు రావడమే కల్పం యొక్క ఈ పురుషోత్తమ సంగమయుగములో వస్తారు. జ్ఞాన సాగరుడు నిరాకార పరమపిత పరమాత్మ శివ. మాట్లాడగలిగేందుకు కూడా వారికి శరీరము తప్పకుండా కావాలి. ఇకపోతే, నీటి విషయమైతే లేనే లేదు. మీకు సంగమయుగములోనే ఈ జ్ఞానం లభిస్తుంది. మిగిలినవారందరి వద్దా భక్తి ఉంది. భక్తి మార్గంవారు గంగ నీటిని కూడా పూజిస్తూ ఉంటారు. పతిత-పావనుడైతే తండ్రి ఒక్కరే. వారు రావడము ఒక్కసారే వస్తారు, అనగా ఎప్పుడైతే పాత ప్రపంచం మారవలసి ఉంటుందో అప్పుడే వస్తారు. ఇప్పుడు దీనిని ఎవరికైనా అర్థం చేయించడంలో బుద్ధి కూడా కావాలి. ఏకాంతములో విచార సాగర మంథనము చేయవలసి ఉంటుంది. జ్ఞాన

సాగరుడు, పరమపిత పరమాత్మ ఒక్క శివుడేనని మనుష్యులు అర్థం చేసుకునేందుకు ఏమి వ్రాయాలి. వారెప్పుడైతే వస్తారో, వారి పిల్లలు ఎవరైతే బ్రహ్మాకుమారులుగా-కుమారీలుగా అవుతారో, వారు జ్ఞానాన్ని ధారణ చేసి జ్ఞాన గంగలుగా అవుతారు. అనేక జ్ఞాన గంగలు ఉన్నారు, వారు జ్ఞానాన్ని వినిపిస్తూ ఉంటారు. వారే సద్గతిని చేయగలుగుతారు. నీటిలో స్నానం చేయడం ద్వారా పావనులుగా అవ్వలేరు. సంగమములోనే జ్ఞానం ఉంటుంది. ఇది అర్థం చేయించడానికి యుక్తి కావాలి. చాలా అంతర్ముఖులుగా ఉండాలి. శరీర భానాన్ని వదిలి స్వయాన్ని ఆత్మగా భావించాలి. ఈ సమయంలో మేము పురుషార్థులము అని అంటారు, స్మృతి చేస్తూ-చేస్తూ ఎప్పుడైతే పాపాలు సమాప్తమవుతాయో అప్పుడు యుద్ధం ప్రారంభమవుతుంది, అప్పటికల్లా అందరికీ సందేశము లభించాలి. సందేశము లేక మెసేజ్ అయితే శివబాబాయే ఇస్తారు. ఖుదాను పైగంబర్ (సందేశకుడు) అని అంటారు కదా. మీరు అందరి వద్దకూ ఈ సందేశాన్ని చేరుస్తారు, స్వయాన్ని ఆత్మగా భావిస్తూ పరమపిత పరమాత్మతో యోగం జోడించినట్లయితే తండ్రి ప్రతిజ్ఞ చేస్తున్నారు - మీ జన్మ-జన్మాంతరాల పాపాలు తొలగిపోతాయి. ఈ విషయాలనైతే తండ్రి కూర్చొని బ్రహ్మా ముఖము ద్వారా అర్థం చేయిస్తారు. నీటి గంగ ఏమి అర్థం చేయించగలదు. అనంతమైన తండ్రి అనంతమైన పిల్లలకు అర్థం చేయిస్తారు - మీరు సత్యయుగములో ఎంత సుఖీగా, సంపన్నులుగా ఉండేవారు, ఇప్పుడు దుఃఖితులుగా, నిరుపేదలుగా అయిపోయారు. ఇది అనంతమైన విషయము. ఇకపోతే, ఈ చిత్రాలు మొదలైనవన్నీ భక్తి మార్గానికి చెందినవి. ఈ భక్తి మార్గం యొక్క సామగ్రి కూడా తయారవ్వాలి. శాస్త్రాలు చదవడము, పూజ చేయడము, ఇది భక్తి కదా. నేను శాస్త్రాలు మొదలైనవి ఏమైనా చదివిస్తానా. నేనైతే పతితులైన మిమ్మల్ని పావనంగా తయారుచేయడం కోసం స్వయాన్ని ఆత్మగా భావించండి అన్న జ్ఞానాన్ని వినిపిస్తాను. ఇప్పుడు ఆత్మ మరియు శరీరం రెండూ పతితంగానే ఉన్నాయి. ఇప్పుడు తండ్రిని స్మృతి చేసినట్లయితే మీరు దేవతలుగా అయిపోతారు. దేహం యొక్క సర్వ పాత సంబంధీకుల నుండి మమకారము తొలగిపోవాలి. మీరు వచ్చినట్లయితే మేము ఇంకెవరి మాటలను వినము, ఒక్క మీతోనే సర్వ సంబంధాలను జోడిస్తాము మరియు దేహధారులందరినీ మర్చిపోతాము అని గానం చేస్తారు కూడా. ఇప్పుడు తండ్రి మీకు మీ ప్రతిజ్ఞను గుర్తు చేయిస్తారు. తండ్రి అంటారు, నాతో యోగాన్ని జోడించడం ద్వారానే మీ వికర్మలు వినాశనమవుతాయి. మీరు కొత్త ప్రపంచానికి యజమానులుగా అవుతారు. ఇదే లక్ష్యము ఉద్దేశ్యము. రాజులతోపాటు ప్రజలు కూడా తప్పకుండా తయారవ్వాలి. రాజులకు దాస-దాసీలు కూడా కావాలి. తండ్రి అన్ని విషయాలను అర్థం చేయిస్తూ ఉంటారు. యోగములో బాగా ఉండకపోతే, దైవీ గుణాలను ధారణ చేయకపోతే ఉన్నత పదవిని ఎలా పొందుతారు? ఇంట్లో ఏదో ఒక విషయముపై గొడవ, కలహము జరుగుతుంది కదా. మీ ఇంట్లో కలహము ఉంది, అందుకే జ్ఞానం నిలవడం లేదు అని తండ్రి రాస్తారు. స్త్రీ, పురుషులు ఇరువురూ సరిగ్గా నడుస్తున్నారా? అని బాబా అడుగుతారు. నడవడిక చాలా బాగుండాలి. క్రోధం యొక్క అంశము కూడా ఉండకూడదు. ఇప్పుడైతే ప్రపంచంలో ఎన్ని గొడవలు మరియు అశాంతి ఉంది. మీలో చాలామంది జ్ఞాన-యోగాలలో చురుకుగా అయిపోతే, అప్పుడిక ఇతరులు కూడా ఎంతగానో స్మృతి చేయడం మొదలుపెడతారు. మీ అభ్యాసం కూడా బాగా అవుతుంది మరియు బుద్ధి కూడా విశాలమైపోతుంది.

బాబాకు చిన్న చిత్రాలు అంతగా నచ్చవు. అన్నీ పెద్ద-పెద్ద చిత్రాలుగా ఉండాలి. బయట ముఖ్యమైన స్థానాలలో పెట్టండి. ఏ విధంగా నాటకములో పెద్ద-పెద్ద చిత్రాలను పెడతారు కదా. అసలు పాడవనటువంటి మంచి-మంచి చిత్రాలను తయారుచేయండి. మెట్ల చిత్రాన్ని కూడా చాలా పెద్ద-పెద్దగా తయారుచేసి అందరి దృష్టి పడే స్థానంలో పెట్టండి. షీట్ పై రంగు మొదలైనవి ఎంత దృఢంగా వేయించాలంటే నీరు లేక ఎండలలో పాడవ్వకూడదు. ముఖ్యమైన స్థానాలలో పెట్టండి లేక ఎక్కడైనా ఎగ్జిబిషన్ జరిగితే అక్కడ ముఖ్యమైన పెద్ద చిత్రాలు రెండు, మూడు పెట్టినా సరిపోతుంది. ఈ సృష్టి చక్రం కూడా వాస్తవానికి గోడ అంత తయారవ్వాలి. 8-10 మంది మనుష్యులు దానిని ఎత్తి పెట్టగలిగేలా ఉండాలి. ఎవరైనా దూరం నుండి చూసినా కూడా అది పూర్తిగా, స్పష్టముగా తెలియాలి. సత్యయుగంలోనైతే ఇన్ని ఇతర ధర్మాలు ఉండవు. అవైతే తర్వాత వస్తాయి. మొదట అయితే స్వర్గంలో చాలా కొద్దిమంది మనుష్యులు ఉంటారు. ఇప్పుడు ఇది స్వర్గమా లేక నరకమా - మీరు ఈ విషయంపై చాలా బాగా అర్థం చేయించవచ్చు. ఎవరు వస్తే వారికి అర్థం చేయిస్తూ ఉండండి. పెద్ద-పెద్ద చిత్రాలు ఉండాలి. పాండవులవి పెద్ద-పెద్ద బొమ్మలను ఎలా తయారుచేస్తారు. మీరు కూడా పాండవులు కదా.

శివబాబా అయితే సంగమంలో చదివిస్తారు. ఆ శ్రీకృష్ణుడు సత్యయుగం యొక్క మొదటి రాకుమారుడు, మీరు అర్థం చేయిస్తూ-అర్థం చేయిస్తూ మీ రాజ్యాన్ని స్థాపన చేసుకుంటారు. కొందరు చదువుతూ-చదువుతూ విడిచిపెట్టేస్తారు. స్కూలులో కూడా ఎవరైనా చదవలేకపోతే చదువును విడిచిపెట్టేస్తారు. ఇక్కడ కూడా చదువును విడిచిపెట్టేసినవారు

చాలామంది ఉన్నారు, మరి వారు స్వర్గములోకి రారా? నేను విశ్వానికి యజమానిని, నా నుండి ఎవరైనా రెండు మాటలను విన్నా కూడా స్వర్గంలోకి తప్పకుండా వస్తారు. ముమ్ముందు ఎంతోమంది వింటారు. ఈ రాజధాని అంతా కల్పపూర్వము వలె స్థాపన అవుతుంది. మేము అనేకసార్లు రాజ్యాన్ని తీసుకున్నాము, మళ్ళీ పోగొట్టుకున్నాము అని పిల్లలు అర్థం చేసుకుంటారు. వజ్ర తుల్యముగా ఉండేవారు, మళ్ళీ గవ్వ తుల్యముగా అయిపోయారు. భారత్ వజ్ర సమానముగా ఉండేది. ఇప్పుడు మళ్ళీ ఏమైంది? భారత్ అయితే అదే విధంగా ఉంటుంది కదా. ఈ సంగమాన్ని పురుషోత్తమ యుగం అని అంటారు. ఉత్తమోత్తమ పురుషులు కూడా ఉన్నారు. మిగిలినవారంతా కనిష్టులు. ఎవరైతే పూజ్యులుగా ఉండేవారో, వారే మళ్ళీ పూజారులుగా అయ్యారు. 84 జన్మలను తీసుకుంటారు. ఆ శరీరాలు కూడా అంతమైపోయాయి, ఆత్మ కూడా తమోప్రధానమైపోయింది. ఎప్పుడైతే సతోప్రధానంగా ఉండేవారో, అప్పుడు ఏమాత్రము పూజించరు. చైతన్యములో ఉన్నారు. ఇప్పుడు మీరు శివబాబాను చైతన్యంగా స్మృతి చేస్తారు. మళ్ళీ పూజారులుగా అయినప్పుడు రాళ్ళను పూజిస్తారు. ఇప్పుడు బాబా చైతన్యంగా ఉన్నారు కదా. మళ్ళీ వారి రాతి విగ్రహాలనే తయారుచేసి పూజిస్తూ ఉంటారు. రావణ రాజ్యంలో భక్తి ప్రారంభమవుతుంది. ఆత్మలైతే అవే, భిన్న-భిన్న శరీరాలను ధారణ చేస్తూ వచ్చాయి. కింద పడడంతోనే భక్తి ప్రారంభమవుతుంది. బాబా మళ్ళీ వచ్చి జ్ఞానాన్ని ఇస్తారు, అప్పుడు పగలు ప్రారంభమవుతుంది. బ్రాహ్మణుల నుండి దేవతలుగా అవుతారు. ఇప్పుడైతే దేవత అని అనరు. బ్రహ్మ అయితే సత్యయుగంలో ఉండరు. ఇక్కడ బ్రహ్మ తపస్య చేస్తున్నారు. వారు మనిషి కదా. శివబాబాను శివ అనే అంటారు. వీరిలో ఉన్నా కూడా శివబాబా అనే అంటారు. వేరే ఏ పేరును పెట్టడం జరగదు, వీరిలోకి శివబాబా వస్తారు. వారు జ్ఞాన సాగరుడు, ఈ బ్రహ్మ తనువు ద్వారా జ్ఞానాన్ని ఇస్తారు. కావున చిత్రాలు మొదలైనవాటిని కూడా చాలా వివేకంతో తయారుచేయాలి. ఇందులో రాయబడినదే ఉపయోగపడుతుంది. పతిత-పావని నీటి సాగరమా లేక నీటి నదులా? లేక జ్ఞాన సాగరుడు మరియు వారి నుండి వెలువడిన జ్ఞాన గంగలైన బ్రహ్మకుమారీ-కుమారులా? వీరికే తండ్రి జ్ఞానాన్ని ఇస్తారు. బ్రహ్మ ద్వారా ఎవరైతే బ్రాహ్మణులుగా అవుతారో వారే మళ్ళీ దేవతలుగా అవుతారు. విరాట రూప చిత్రాన్ని కూడా చాలా పెద్దగా చూపించాలి. ఇది ముఖ్యమైన చిత్రము.

బాబా అర్థం చేయిస్తారు - మధురమైన పిల్లలూ, మీరు మీ బుద్ధిని శుద్ధమైనదిగా చేసుకోవాలి. వీరి దృష్టి అశుద్ధముగా ఉంది అని బాబా గమనించినప్పుడు, ఇక వీరు నడవలేరు అని భావిస్తారు. మీ ఆత్మ ఇప్పుడు త్రికాలదర్శిగా అవుతుంది, దీనిని ఎవరో అరుదుగా అర్థం చేసుకుంటారు. చాలా అవివేకులుగా ఉన్నారు. తండ్రికి విడాకులు ఇచ్చేస్తారు. రాజధాని స్థాపన అవుతుందని అయితే పిల్లలు అర్థం చేసుకుంటారు. అందులోకి అందరూ కావాలి. చివరలో అన్నీ సాక్షాత్కారమవుతాయి. ఫస్ట్ క్లాస్ అయిన దాస-దాసీలు కూడా తయారవుతారు. ఫస్ట్ క్లాస్ అయిన దాసి కృష్ణుని పాలనను చేస్తుంది. పాత్రలను శుభ్రం చేసేవారు, భోజనం తినిపించేవారు, శుభ్రం చేసేవారు అందరూ ఉంటారు. ఇక్కడి నుండే వెలువడుతారు. ఫస్ట్ నంబరువారు తప్పకుండా మంచి పదవిని పొందుతారు. ఆ అనుభూతి కలుగుతుంది. వీరు చాలా బాగా మురళీని వినిపిస్తారు, కానీ యోగము తక్కువగా ఉంది అని బాబాకు పిల్లలను చూసినప్పుడు అనిపిస్తుంది. కొందరు స్త్రీలు, పురుషుల కన్నా కూడా చురుకుగా వెళ్ళిపోతారు. ఒకరు జ్ఞానంలో ఉన్నారు, బాబా ఇంకొక చక్రము సరిగ్గా లేదు అని వారంటారు. ఒకరినొకరు అప్రమత్తం చేసుకోవాలి. ప్రవృత్తి మార్గం కదా. జోడి ఒకే విధంగా ఉండాలి. తమ సమానంగా తయారుచేయాలి. చివరిలో మీరు ప్రపంచాన్నే మర్చిపోతారు. మేము హంసలము, వీరు కొంగ అని అర్థం చేసుకుంటారు కదా. ఒకరిలో ఒక అవగుణము, ఇంకొకరిలో ఇంకొకటి ఉంటుంది. సంఘర్షణ కూడా నడుస్తుంది. ఇందులో చాలా శ్రమ ఉంది. ఇది చాలా సహజమైనది. క్షణంలో జీవన్ముక్తి. గవ్వ ఖర్చు లేకుండా ఉన్నతోన్నతమైన పదవిని పొందవచ్చు. పేదవారు ఎవరైతే ఉంటారో వారు మంచి సేవను చేస్తూ ఉంటారు. ఎవరెవరు ఖాళీ చేతులతో వచ్చారో తెలుసు కదా. ఎన్నో తీసుకువచ్చినవారు ఈ రోజు లేరు మరియు పేదవారు చాలా ఉన్నత పదవిని పొందుతున్నారు. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. జ్ఞానమనే ఖడ్గంలో స్మృతి అనే పదునును నింపేందుకు కర్మ చేస్తూ, అంతర్ముఖులుగా అయి, నేను ఆత్మను అని అభ్యాసం చేయాలి. ఆత్మనైన నాకు తండ్రి ఇచ్చిన ఆజ్ఞ ఏమిటంటే - నిరంతరం నన్ను స్మృతి చేయండి. ఒక్క తండ్రితో

సత్యమైన ప్రీతిని పెట్టుకోండి. దేహము మరియు దేహ సంబంధీకుల నుండి మమకారాన్ని తొలగించండి.

2. ప్రవృత్తిలో ఉంటూ ఒకరినొకరు అప్రమత్తం చేసుకుంటూ హంసలుగా అయి ఉన్నత పదవిని తీసుకోవాలి. క్రోధం యొక్క అంశాన్ని కూడా తొలగించాలి, తమ బుద్ధిని శుద్ధంగా చేసుకోవాలి.

వరదానము:- సాక్షిగా అయ్యి కర్మేంద్రియాలతో కర్మను చేయించే కర్త అన్న భానం నుండి ముక్తులుగా, అశరీరులుగా కండి

ఎప్పుడు కావాలనుకుంటే అప్పుడు శరీరంలోకి రండి మరియు ఎప్పుడు కావాలనుకుంటే అప్పుడు అశరీరిగా అవ్వండి. ఏదైనా కర్మ చేయాలంటే కర్మేంద్రియాలను ఆధారంగా తీసుకోండి కానీ ఆధారము తీసుకునే నేను ఆత్మను అన్నదానిని మర్చిపోవద్దు, చేసేవాడిని కాను, చేయించేవాడిని. ఏ విధంగా ఇతరుల చేత పని చేయిస్తారు, ఆ సమయంలో స్వయాన్ని వేరుగా భావిస్తారు, అదే విధంగా సాక్షిగా అయ్యి కర్మేంద్రియాలతో కర్మ చేయించండి, అప్పుడు కర్త అన్న భానం నుండి ముక్తులై అశరీరిగా అయిపోతారు. కర్మ మధ్య-మధ్యలో ఒకటి రెండు నిముషాలైనా సరే అశరీరిగా అయ్యే అభ్యాసం చేసినట్లయితే చివరి సమయంలో చాలా సహాయం లభిస్తుంది.

స్లోగన్:- విశ్వ మహారాజుగా అవ్వాలంటే విశ్వానికి సకాష్ ఇచ్చేవారిగా కండి.